జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## మహబూబ్‌నగర్

నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట

సోమవారం, ఆగస్టు 3, 2026 | పేజీలు :5







## అమెరికాలో యెన్నంకు ‘కమ్యునిటీ సర్వీస్ అవార్డు’







## టన్ను ధర రూ. 23,852

**మహబూబ్‌నగర్(ప్రజాజ్యోతి)** ఓ వైపు ప్రకృతి, మరో వైపు దళారుల ధరలు రైతులను నట్టేట ముంచుతున్న సమయంలో తాను ఆదుకుంటానంటూ ఆయిల్‌పామ్ పంట తెరపైకి వచ్చింది. దశల వారీగా సాగుచేస్తున్న రైతులకు కాసుల వర్షం కురిపిస్తోంది. మొదట్లో 2వేల ఎకరాల సాగు నుంచి ప్రస్తుతం 6వేల500 ఎకరాలకు పెరిగింది. గతంలో మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ రూ. 18వేల ధర ఉండగా, ప్రస్తుతం రూ. 23వేల 852 పెరిగింది. దీంతో ఆయిల్‌పామ్ రైతులు సంబురపడుతున్నారు.

రూ. 3 కోట్ల మేరకు అమ్మకాలు.. ఆయిల్‌పామ్ దిగుబడులు రైతులకు పెద్ద ఎత్తున చేతికి వస్తున్నాయి. ఎలాంటి చీడపీడలు, ప్రకృతి వైపరీత్యాల ప్రభావం లేకపోవడంతో దిగుబడులు ఇబ్బడి ముబ్బడిగా వస్తున్నాయి.

**పంట మార్పిడి వైపు రైతుల అడుగులు..**

జిల్లాలో ప్రతీ వానా కాలం, యాసంగిలో రైతులు ఒకే రకమైన పంటలను సాగు చేయడం వల్ల భూమి సారం కోల్పోవడమే కాకుడా ఎక్కువగా పంట పండటం వల్ల సరైన ధర

## అమెరికా గడ్డపై తెలంగాణ ప్రతినిధుల సందడి

### – అమెరికా తెలుగు అసోసియేషన్ (ఏ టి ఏ) 19వ మహాసభల్లో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు




**మహబూబ్‌నగర్/బాల్టిమోర్, ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం బాల్టిమోర్ నగరంలో ప్రతిష్మాత్మకంగా నిర్వహిస్తున్న అమెరికా తెలుగు అసోసియేషన్ 19వ మహాసభలు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు వేదికగా ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ మహాసభల్లో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి, వి. శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న పరిపూర్ణం

### –సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఘన సన్మానం




నగర్ కర్నూల్ : ఆగస్ట్ 02 (ప్రజా జ్యోతి) వార్తా రచనలో ఉత్తమ కథనాలు అందించి సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా జర్నలిజంలో నూతన ఒరవడి సృష్టించిన నవతెలంగాణ దినపత్రిక మహబూబ్ నగర్ బ్యూరో ఏ.పరిపూర్ణం కు ఉత్తమ అవార్డును అందించారు. హైదరాబాదులోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన నవ తెలంగాణ 11వ,వార్షికోత్సవంలో ఆయనకు ఈ అవార్డును అందజేశారు. గతంలోనూ అనేక మార్లు అవార్డులు అందుకున్న

# ఉత్తమ జర్నలిస్టు అవార్డు అందుకున్న పరిపూర్ణం

పరిపూర్ణం కర్నూలు జిల్లా కేంద్రంలో 2012 లో నాటి విద్యా శాఖ మంత్రి డొక్క మాణిక్య వరప్రసాద్ వీఆర్ బొమ్మ రెడ్డి అవార్డు అందజేశారు,ఆ తర్వాత 2013 లోరాజమండ్రిలో మరోసారి వీఆర్ బొమ్మ రెడ్డి అవార్డును అందుకున్నారు.రాష్ట్రం ఏర్పడిన తర్వాత మహబూబ్ నగర్ రోనాల్డ్ రోజ్ ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందజేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మరోసారి ఉత్తమ జర్నలిస్టు అవార్డును అందుకున్నారు.తర్వాత 2026 జూలై 19న,బెస్ట్ జర్నలిస్ట్ అవార్డును తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో అందజేశారు.ఆగస్టు మొదటి తేదిన హైదరాబాదులోని బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉత్తమ జర్నలిస్ట్ అవార్డును టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.ఆర్,చీఫ్ జర్నల్ మేనేజర్ ప్రభాకర్,ఎడిటర్ రాంపల్లి రమేష్,జనరల్ మేనేజర్ వెంకటేష్,మఫిశియల్, ఇన్చార్జి వేణుమాధవ్ తదితరులు హాజరయ్యారు.

## అమెరికా భారత్ వాణిజ్య ఒప్పందాలు రద్దు చేయాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు

నాగర్ కర్నూల్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

అమెరికా బ్రిటన్ న్యూజిలాండ్ లతో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నది భారత్ వ్యవసాయ రంగంలోకి 32 దేశాల నుండి దిగుమతులను ప్రోత్సహిస్తూ... జీరో సంఘంతో దిగుమతులు చేయడానికి పరిస్థితి ఉందని వెంటనే ఈ వాణిజ్య ఒప్పందాలు రద్దు చేసుకోవాలని సిపిఎం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ధశీ పర్వతాలు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.  ఆదివారం రోజు అచ్చంపేట పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో ఉన్న పివి రావు భవనంలో జరిగిన సిపిఎం పార్టీ రాజకీయ శిక్షణ తరగతులు పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి జిల్లా కార్యదర్శి వి పర్వతాలు మాట్లాడారు. గత డిసెంబర్లో పత్తిపై ఉన్న 11% సుంకం తగ్గించి 40 లక్షల వేళ్ళ పత్తిని అదనంగా దిగుమతి చేసుకోవడంతో దేశంలో పత్తి ధరలు పడిపోయి కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే పని కేంద్ర ప్రభుత్వం చేయడం దుర్మార్గమని వారు అన్నారు. భారతదేశంలో ఏటా 18 లక్షల కోట్ల వ్యవసాయ ఉత్పత్తులు మార్కెట్కు వస్తుండగా కనీసం మద్దతు ధర అమలు జరగకపోవడం వల్ల రైతులు ఏట నాలుగు లక్షల కోట్ల నష్టపోతున్నారని ప్రముఖ ఆర్థికవేత్త అశోక్ గులాబీ ప్రకటించారని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తుల వ్యయం పై 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయిస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం ఉత్పత్తి ధరలను తగ్గించి నిర్ణయించడం వల్ల గిట్టుబాటు ధర రావడంలేదని అన్నారు. కనీస మద్దతు



ధరల చట్టాన్ని పార్లమెంట్లో ఆమోదించాలని ఆందోళన చేస్తున్నప్పటికీ కేంద్రము నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని రుణ విమోచన చట్టం చేయాలని...కోరుతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం చేయడం లేదని రైతులకు గిట్టుబాటు ధరలతో పాటు పంట రుణాల సౌకర్యం ప్రకృతి వైపరీత్యాల నష్టపరిహారం భీమ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

సిపిఎం పార్టీ గ్రామ గ్రామాన కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు ఎక్కడికి ఎక్కడెక్కడ ఉద్యమ పోరాటాలు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్దేశానాయక్ జిల్లా కమిటీ సభ్యులు శంకర్ నాయక్ మల్లేష్ నిర్మల మండల కార్యదర్శి వర్గం సైదులు మండల నాయకులు గుండె మల్లేష్ బి రాములు శివకుమార్ రజిత సరిత శివ లీల వెంకటయ్య స్వరూప మల్లేష్ ఏమయ్యా రాములు తదితరులు ఉన్నారు.

# స్నేహం విలువ... వేల కట్టలేనిది

**-- వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్ చందు నాయక్**

**-- ఘనంగా స్నేహితుల దినోత్సవం**

నాగర్ కర్నూల్ ఆగస్టు 2 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)

సమాజంలో అన్ని బంధాల కన్నా... స్నేహబంధం మిన్న స్నేహ బంధాన్ని వేల కట్టలేమని వాకర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎల్ చందు నాయక్ స్పష్టం చేశారు.స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అచ్చంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అచ్చంపేట స్టేడియంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉదయం మార్నింగ్ వాక్ అనంతరం సభ్యులు స్నేహబంధానికి ప్రతీకగా ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకుని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం డ్యాన్సులు, నృత్యాలతో ఉత్సాహంగా సంబరాలు జరుపుకుంటూ స్నేహితుల దినోత్సవాన్ని ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ ఫౌండర్ చందునాయక్ మాట్లాడుతూ, ప్రతి రోజు ఉదయం కలిసి నడవడం ద్వారా ఆరోగ్యంతో పాటు ఆప్యాయత, అనుబంధం, స్నేహం మరింత బలపడుతుందని తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యుల మధ్య ఏర్పడిన అనుబంధం ఒక కుటుంబ బంధంగా మారిందని, జీవితంలో ఇలాంటి ఆనంద క్షణాలు అరుదుగా లభిస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయుడు బషీర్ తన కవితలతో  ఆకట్టుకోగా, చందునాయక్ రచించిన స్నేహ కవితకు సభ్యుల నుంచి విశేష స్పందన లభించింది. అనంతరం స్టేడియం నుంచి బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి స్నేహితుల దినోత్సవం సందేశాన్ని ప్రజలకు చాటిచెప్పారు. ర్యాలీకి స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ సభ్యులను అభినందించారు.

ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, డిప్యూటీ తహసీల్దార్ రమేష్, ప్రధాన కార్యదర్శి ప్రమోద్, కోశాధికారి పోల శ్రీనివాసులు, రూపుల నాయక్, బషీర్, సాయిరాం, పూర్వ అధ్యక్షులు భగీరనాథ్, భాస్కర్, స్వామి, నర్సోజి, నిరంజన్, రాములు, జమీర్, ఖాదర్, ప్రకాష్, శ్రీకాంత్, బిచ్చ నాయక్, రిటైర్డ్ ఎమ్మార్వో ఇక్బాల్, మాధవాచారి, శివరామకృష్ణ, ఖదీర్, హరి, సాదిక్, నిరంజన్.ప్రియాంక, నగేష్, శ్రీనివాసులు, సామ్య, రాందాసు, పరమేశ్వర్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అమెరికాలో యెన్నంకు 'కమ్యునిటీ సర్వీస్ అవార్డు'

మహబూబ్ నగర్ ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ): అమెరికాలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డికి అమెరికా తెలుగు అసోసియేషన్ ప్రతిష్టాత్మక 'కమ్యునిటీ సర్వీస్ అవార్డు'ను ప్రదానం చేసింది. విద్యా రంగంలో, ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్య, నాణ్యమైన బోధన, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఆయన చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందించారు. ఈ సందర్భంగా యెన్నం మాట్లాడుతూ ఈ గౌరవం తనపై మరింత బాధ్యతను పెంచిందని, పేద విద్యార్థుల భవిష్యత్తు కోసం మరింత కృషి చేస్తానని తెలిపారు. ఆయనకు ఈ అంతర్జాతీయ గౌరవం లభించడంపై మహబూబ్‌నగర్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఆయిల్‌పామ్‌తో కాసుల వర్షం

రాక రైతు లు ఇబ్బంది పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ఇక నుంచి పంట మార్పిడిని తప్పనిసరిగా పాటించాలంటూ ప్రభుత్వం సూచనిలిస్తోంది. సంప్రదాయ పంటలకు భిన్నంగా మంచి ధర ఉండటం, కంపెనీ బాయ్ బ్యాక్, సాగులో ఎలాంటి ఇబ్బందులు లేకపోవడంతో ఆయిల్‌పామ్ వైపే రైతులు మొగ్గుచూపు తున్నారు.

నెల నెలా ఆదాయం..

వ్యవసాయంలో ఏ పంటకు లేని విధంగా ఆయిల్‌పామ్ పంట పెట్టుకున్న రైతులకు నెలనెలా ఆదాయం వస్తుంది. రెండు ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంట పెట్టుకున్న రైతు సరైన సాగు మెలకువలు 3 సంవత్సరాల వరకు పాటిస్తే 36 నెలల తరువాత మొదటి కోత మొదలవుతుంది. అలా ప్రతీ 25 రోజుల కొకసారి గెలలు కోయవచ్చు. కోసిన ప్రతీసారి ఆ నెల టన్ను ధర ప్రకారంగా రైతు ఖాతాలో డబ్బులు జయచేయబడతాయి.

## అమెరికా గడ్డపై తెలంగాణ ప్రతినిధుల సందడి

ఈ సందర్భంగా వారు ప్రవాస తెలుగు ప్రజలను ఆప్యాయంగా కలుసుకుని, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.తెలుగు భాష, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా విస్తరింపజేయడంలో అమెరికా తెలుగు అసోసియేషన్ విశేష కృషి చేస్తోందని వారు కొనియాడారు. స్వదేశానికి దూరంగా ఉన్నప్పటికీ తెలుగు వారందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించడంలో ఇటువంటి మహాసభలు కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.ప్రవాస భారతీయులు తెలంగాణ అభివృద్ధికి అందిస్తున్న సహకారం అభినందనీయమని, స్వస్థలంతో వారి అనుబంధం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

## విశ్వహిందు పరిషత్ అద్వర్యం లోనేడు దీరజ్ చిన్నస్వామిరాక



అడ్డాకుల. అగస్ట్ 2(ప్రజాజ్యోతి)

అడ్డాకుల మండల కేంద్రానికి స్థానిక శ్రీ శ్రీ శివాంజనేయ స్వామి దేవస్థానంలో గురు పౌర్ణమి వారోత్సవాల్లో భాగంగా సోమవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో చిన్నదియర్ స్వామి రానున్నట్లు రాచాలా జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు సోమవారం ఉదయం 9 గంటలకు గురు పూజా కార్యక్రమం అనంతరం స్వామివారి ప్రసంగ కార్యక్రమం మన హిందూ ధర్మం గురించి ప్రసంగించనున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమానికి పరిషత్ నిర్వాహకులు జ్యోతి రానున్నట్లు వారు తెలియజేశారు కార్యక్రమానికి అడ్డాకుల గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు

# రాష్ట్రంలో కాంగ్రెస్‌కు నిరుద్యోగుల ఉసురు తప్పదు'

**- 2లక్షల ఉద్యోగాల భర్తీకి వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలి**
**- పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 15 వేల పోస్టులను భర్తీ చేయాలి**
**- బీజేపీ జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్**

వనపర్తి, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను వెంటనే భర్తీ చేసి, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని బీజేపీ వనపర్తి జిల్లా మీడియా కన్వీనర్ గజరాజుల తిరుమలేష్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలో విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. నిరుద్యోగులకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. పోలీస్ శాఖలో ఇటీవల ప్రకటించిన నియామకాలు సరిపోవని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న 15 వేల పోలీస్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. నిరుద్యోగులను మభ్యపెట్టేలా తూతూమంత్రంగా నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నారని ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నియామకాల విషయంలో యువతను నిరాశపరిచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పరిస్థితిలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, నిరుద్యోగులు, విద్యార్థులు, రైతుల సమస్యలను విస్మరించి ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో బీజేపీ యువమోర్చా (బీజేవైఎం), ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగుల తరపున ఆందోళనలు నిర్వహిస్తామని గజరాజుల తిరుమలేష్ హెచ్చరించారు.



## ఇషా గ్రామోత్సవం" వాలీబాల్ టోర్నీలో సత్తా చాటిన గాదిర్యాల్ యువకులు

### హైదరాబాద్ జరిగే పోటీలకు అర్హత

**మహబూబ్‌నగర్, ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** మహబూబ్‌నగర్, వికారాబాద్ జిల్లాల ఆధ్వర్యంలో నిర్వహించిన 18వ ఇషా గ్రామోత్సవం వాలీబాల్ టోర్నమెంట్‌లో గాదిర్యాల్ గ్రామ యువకులు ప్రతిభ చాటారు. 30కి పైగా గ్రామాల నుంచి పాల్గొన్న జట్ల మధ్య జరిగిన ఉత్కంఠభరిత పోటీల్లో గాదిర్యాల్ జట్టు అద్భుత ప్రదర్శన కనబర్చి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ విజయంతో గాదిర్యాల్ వాలీబాల్ జట్టు హైదరాబాద్‌లో జరిగే తదుపరి స్థాయి పోటీలకు అర్హత సాధించింది. గ్రామ యువత క్రీడాస్ఫూర్తి, సమిష్టి కృషి, క్రమశిక్షణకు ఈ విజయం నిదర్శనంగా నిలిచిందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.
జట్టుకు హర్షవర్ధన్ కెప్టెన్‌గా వ్యవహరించగా, వెంకట్, రమేష్, గణేష్, గని, శివ, భాను ప్రసాద్ తదితరులు జట్టులో సభ్యులుగా పాల్గొని అద్భుత



ఆటతీరుతో ఆకట్టుకున్నారు. హైదరాబాద్‌లో జరిగే పోటీల్లోనూ గాదిర్యాల్ జట్టు విజయవంతంగా రాణించి జిల్లా, గ్రామానికి మరింత పేరు తీసుకురావాలని గ్రామ పెద్దలు, యువకులు ఆకాంక్షించారు.

## ఘనంగా మహిళా స్నేహితుల దినోత్సవం

### -స్నేహితులుంటేనే ఆరోగ్యం,ఐశ్వర్యం ప్రాప్తి

**నాగర్ కర్నూల్ : ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)**

జై గౌడ జిల్లా మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జై గౌడ మహిళా జిల్లా అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి కాలంలో స్నేహితులు తక్కువ సంఖ్యలో ఉంటున్నారని పూర్వకాలంలో కనీసం వందమంది మిత్రులుండే వారని,ఆ సంఖ్య నేడు పదులకు చేరిందని అన్నారు.అనంతరం స్నేహితులతో మెహంది కార్యక్రమాన్ని జరిపి ఏ సందర్భానికైనా స్నేహితులుంటేనే కార్యం ముందుకు వెళుతుందని, స్నేహితుల సహకారం,తోడ్పాటు ప్రతి ఒక్కరికి అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో జ్యోతి,నిర్మల,దివ్యా,కవిత,స్రవంతి,హేమలత, పద్మ, జయశ్రీ,సరస్వతి,శోభ,లక్ష్మి,గీత,గౌడ బంధువులు పాల్గొన్నారు.



## శ్రీరంగాపురంలో బీఆర్ఎస్‌కు ఎదురుదెబ్బ

**- బీఆర్ఎస్ వీడి కాంగ్రెస్‌లో చేరిన ఉపసర్పంచ్, వార్డు సభ్యులు**

**శ్రీరంగాపురం, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి):** మండలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సమక్షంలో శ్రీరంగాపురం ఉపసర్పంచ్ కళ్యాణకారి కాజా, వార్డు సభ్యులు చిట్టెమ్మ కురుమయ్య, శేఖర్, సుధా, రవి సాగర్ కాంగ్రెస్ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విష్ణు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు అందరూ ఐక్యంగా పనిచేయాలని సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్ర యాదవ్, గోవింద్, బహుజన రమేష్, రాజ్యలక్ష్మి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## 37 ఏళ్ల నిజాయితీ సేవలకు ఘన సన్మానం




**మహబూబ్‌నగర్, ఆగస్టు 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ):** మహబూబ్‌నగర్ నగరంలోని ఎ ఎస్ఎన్ గార్డెన్, శేషాద్రి నగర్‌లో నిర్వహించిన ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగి ఎం. విజయ బాబు ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విజయబాబును ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, విజయ బాబు కండక్టర్‌గా 37 సంవత్సరాల పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా అత్యంత నిబద్ధతతో, నిజాయితీతో విధులు నిర్వర్తించి ప్రయాణికుల అభిమానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. ప్రజాసేవ పట్ల ఆయన చూపిన అంకితభావం అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం కూడా విజయ బాబు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు భాస్కర్ చారి, శ్రీనివాసులు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాల గోడ పత్రిక విడుదల



**నాగర్ కర్నూల్ : ఆగస్టు 02 (ప్రజా జ్యోతి)** శ్రీ మహారాజ్ పాపన్న గౌడ్ 376 వ, జయంతి జాతీయ ఉత్సవాలు ఈనెల 10న,సోమవారం రవీంద్ర భారతి ఆడిటోరియంలో జరిగే జయంతి ఉత్సవాలు విజయవంతం చేయాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారాయణ గౌడ్ పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లా జైగౌడ మహిళా విభాగం అధ్యక్షురాలు సోమ ప్రగతి గౌడ్ ఆధ్వర్యంలో గోడపత్రిక,కర పత్రాలు విడుదల చేశారు.పాపన్న గౌడ్ జయంతికి జిల్లా నుండి విశేష స్పందన రావాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో జై గౌడ మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నంబావి మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమీక్ష సమావేశం



**చిన్నంబావి, ఆగస్టు 2 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10.30 గంటలకు సర్పంచులు, వివిధ శాఖల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుర్ణ ఆదర్శ్ గౌడ్ ఆదివారం పత్రికా ప్రకటనలో తెలిపారు.సమావేశంలో గ్రామ పంచాయతీల అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణ, జల సంరక్షణ, ఆర్థిక సంఘం నిధుల వినియోగం తదితర అంశాలపై సమీక్షించనున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.